విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
బుధవారం 12 జూన్ 2024 8పేజీలు

బడి గంట మోగింది

రేపటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం
- అసంపూర్తిగా నాడు-నేడు పనులు

- వేధిస్తున్న పాఠ్యపుస్తకాల కొరత
- కొత్త ప్రభుత్వం రాకతో విద్యాశాఖలో ఆనందం

విశాలాంధ్ర-తొట్టంబేడు : బడి గంట మోగింది. వేసవి సెలవుల అనంతరం 50 రోజులు తరువాత పాఠశాలలు గురు వారం నుంచి పునఃప్రారంభం అవుతు న్నాయి. కోటి ఆశలతో విద్యార్థులు బడి బాట పట్టను న్నారు. పాఠశాలలు తెరచు కుంటున్నప్పటికీ 'నాడు-నేడు' పనులు మాత్రం అసంపూర్తి గానే ఉన్నాయి. 'స్టూడెంట్స్ కిట్' కొంతమేర పాఠశా లలకు ఇప్పటికే చేరినప్పటికీ... పాఠ్య పుస్తకాల కొరత మాత్రం వేధిస్తోంది. పలు రకాల సమస్యల నడుమ ప్రభుత్వ బడు లు తెరుచుకుంటున్నాయి. నూతన ప్రభుత్వం రాకతో విద్యాశాఖ వర్గాలు ఆనందంలో ఉన్నాయి.తిరుపతి జిల్లా పరిధిలోని 34 మండలాల్లో 3,038 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరం నివేదికల ప్రకారం 3,03,237మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలల్లో బోధనా సిబ్బంది 8,199 మంది ఉండగా... బోధనేతర సిబ్బంది 349 మంది మొత్తం 8,548మంది ఉన్నారు. విద్యాశాఖలో పూర్వపు ముఖ్య మంత్రి జగన్ తెచ్చిన సంస్కరణల ఫలి తంగా దాదాపు 80శాతం ఏకోపా ధ్యాయ పాఠశాలలుగా మారిపోయాయి. ఏకోపా ధ్యాయ పాఠశా లల్లో బోధన ప్రశ్నార్థంగా మారింది. బడి తెరిచే వేళ ఒకే ఉపాధ్యా యుడు ఉండటం వలన అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యా యి. ఈ ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉత్తర్వు లను అమలు చేయాలా...? లేక బోధన చేయాలో అర్థం కాని పరిస్థితి. ఇక ప్రాథమి కోన్నత పాఠశా లల విషయానికి వస్తే... ఇక్కడ స్కూల్ అసిస్టెంటు పోస్టులు రద్దు చేశారు.ఈ కారణంగా ఇక్కడ కూడా బోధనా ప్రమా ణాలు పడిపో యాయి.

2

పండుగ వాతావరణంలో

ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ షన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారంగన్నవరం మం డలం కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్క్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ షన్మోహన్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రత్యక్ష ప్రసారం సంబంధిత అంశాలకు సంబందించి ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజనల్, నియోజకవర్గ, మునిసిపల్, మండల స్థాయి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శ కాల మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా .

2లో

బడి గంట మోగింది

(మొదటి పేజీ తరువాయి) ప్రాథమికోన్నత పాఠశాలలను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన పేద బాలికల విద్య ప్రశ్నార్థకంగా మారింది. బాలికలను మూడు కిలోమీటర్ల దూరం పైగా ఉన్న ఉన్నత పాఠశాలలకు పంపడానికి గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు భయపడుతున్నారు. పాఠశాల దూరం ఉండటం వలన తమ పిల్లలకు రక్షణ కరువు అవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విలీనం కారణంగా బాలికలు బడికి వెళ్లకుండా డ్రాప్ అవుట్లుగా మారిపోతున్నారు. ఆర్థిక స్థోమత ఉన్న వారు మాత్రమే ప్రైవేటు బడులకు పంపుతున్నారు. ఇక విద్యాహక్కు చట్టం అమలు కారణంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గే అవకాశం కనిపిస్తోంది. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు బడుల్లో 25శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించవలసి ఉంటుంది. ఇది మంచి నిర్ణయమే అయినా... ఈ ప్రభావం ప్రభుత్వ బడులపై పడుతోంది. విద్యార్థులు ప్రైవేటు బడులకు వెళితే... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ప్రభుత్వ బడుల్లో తెలుగు మాధ్యమం తీసేయడం వలన సగటు విద్యార్థి అభ్యసన స్థాయి పడిపోతోంది. ఆంగ్ల మాధ్యమంలో చదవలేక సగటు విద్యార్థి ఇబ్బంది పడుతున్నాడు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. ఇక 3,4,5వ తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం కూడా సమస్యగా మారింది. ఉన్నత పాఠశాలల్లో 3వ తరగతి నుంచి అడ్మిషన్లు చేసుకోవాల్సి వస్తోంది. సాధారణంగా 1, 6వ తరగతుల్లో మాత్రమే ఎక్కువ అడ్మిషన్లు జరుగుతుంటాయి. విలీనం కారణంగా 3వ తరగతి అడ్మిషన్లు చేసుకోవాల్సి రావడంతో సమస్య ఉత్పన్నమవుతోంది. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎవరూ కూడా 3వ తరగతి కోసం ఉన్నత పాఠశాలకు రారనే సత్యం అందరికీ తెలిసిందే. ఇక 90కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు పోస్టు, పీఈటీ పోస్టు రద్దు చేయడం కూడా విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపుతోంది. ఇలాంటి పాఠశాలల్లో పీఈటీ పోస్టు రద్దు చేయడం వలన విద్యార్థులు క్రీడలకు దూరం కావాల్సి వస్తోంది. వేధిస్తున్న పాఠ్య పుస్తకాల కొరతపాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నప్పటికీ ఇంకా పాఠ్య పుస్తకాలు చాలా వరకు అందుబాటులోకి తీసుకు రాలేదు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పాఠ్యాంశాలు మార్చారు. తిరుపతి జిల్లాకు సంబంధించి 1నుంచి 7వ తరగతి వరకు 7,64,245 పాఠ్యపుస్తకాలు అవసరమై ఉండగా... ఇప్పటి వరకు 3,96,074 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. ఆ తరగతులకు సంబంధించి ఇంకా 3,68,171 పుస్తకాలు రావాల్సి ఉంది. ఇక 8 నుంచి 10వ తరగతి వరకు 5,78,337 పాఠ్య పుస్తకాలు అవసరమై ఉండగా... ఇప్పటి వరకు 4,69,670 పాఠ్య పుస్తకాలు వచ్చాయి. ఇంకా 1,08,667 పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే తిరుపతి జిల్లా పరిధిలో రెండవ దశ నాడు-నేడు పనుల కోసం 645 ప్రాథమిక, 90 ప్రాథమికోన్నత, 206 ఉన్నత పాఠశాలలు ఎంపిక చేశారు. వీటితో పాటు 108 అంగన్వాడీ కేంద్రాలు, 21 జూనియర్ కళాశాలలను ఈ పరిధిలోకి తీసుకు వచ్చారు. వీటికి అన్నింటికి కలిపి రూ.369. 49కోట్లు బడ్జెట్ ఆమోదించారు. అయితే ప్రభుత్వం ఈ పనులకు రూ.165.64కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఇందులో ఇప్పటి వరకు రూ.162.70కోట్లు ఖర్చు చేశారు. ప్రభుత్వం ఆమోదించిన బడ్జెట్ లో ఇంకా రూ.180కోట్లకు పైగా విడుదల చేయాల్సి ఉంది. 2022 విద్యా సంవత్సరం ఆరంభంలో ప్రారంభమైన ఈ పనులు రెండేళ్లు దాటి పోయినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నాడు-నేడు పథకం కింద అభివృద్ధి కోసం పాఠశాలలను ఎంపిక చేసిన గత ప్రభుత్వం... అందుకు అవసరమైన నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేసింది. ఈ ఫలితంగానే పనులు ఆలస్యం అయ్యాయి. విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పిన అప్పటి ముఖ్యమంత్రి జగన్... పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయకుండా జాప్యం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా క్షేత్ర స్థాయిలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఎన్నో పాఠశాలల్లో రెండవ దశ నాడు-నేడులో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనుల కోసం నిధులు మంజూరు చేయగా...ఉన్న వరకు పనులు పూర్తి చేశారు. ఆ తరువాత నిధులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. పనులకు నిధులు నిలుపుదల చేయడంతో అర్ధంతరంగా పనులు నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలు పునఃప్రారంభం అయితే విద్యార్థులు ఎక్కడ కూచోబెట్టాలో అర్థం కాని పరిస్థితి. వర్షాకాలంలో విద్యార్థులు మరిన్ని ఇబ్బందులు పడనున్నారు. స్టూడెంట్స్ కిట్స్ కొరతపాఠశాలల పునఃప్రారంభం రోజునే స్టూడెంట్స్ కిట్స్ 1,48,776మంది విద్యార్థులకు పంపిణీ చేయడానికి అధికారులు మొదట ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో కొద్దిగా ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. స్టూడెంట్స్ కిట్ లో భాగంగా విద్యా సామాగ్రి, బ్యాగు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్ట్, యూనిఫాం, బూట్లు, సాక్సులు, డిక్షనరీ ప్రతి విద్యార్థికి అందించనున్నారు. అయితే చాలా మండలాలకు షూ, బ్యాగులు, డిక్షనరీలు ఇంకా చేరలేదు. 117 ఉత్తర్వులు రద్దు హామీతో ...పాఠశాలల విలీన ప్రక్రియలో భాగంగా సరైన ప్రామాణికత పాటించకుండా ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5వ తరగతులు చదువుతున్న పిల్లలను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఎదురైంది. అయినా పట్టించుకోకుండా పాఠశాలలను కలపడం, అక్కడ ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను రద్దు చేయడం, రేషనలైజేషన్ లో తొలగించడం , ఉన్నత పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తొలగించడం ఉన్న పోస్టులను రద్దు చేయడం వంటి అనర్థాలు 117 ఉత్తర్వులు వలన నష్టపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల అజెండాలో 117 ఉత్తర్వులు రద్దు చేసి యథావిధిగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగి స్తామని హామీతో ఉపాధ్యాయ లోకం ఊపిరి పీల్చుకుంటోంది. నేడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంపై ఉపాధ్యాయులకు ఆశలు చిగురించాయి.డీయస్సీ ప్రకటనపై ఆశలునిరు ద్యోగుల ఆశలకు అనుగుణంగా ఇచ్చిన హామీ మేరకు డీయస్సీ ప్రకటనపై ముఖ్యమం త్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి సంతకం పెట్టనున్నారు. ఇది విద్యాశాఖకు శుభపరిణామం. దీంతో గత ఐదేళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త వినిస్తుం ది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అవకాశం కానున్నది.టీచర్ల బదిలీలు,పదోన్న తులపై కసరత్తుపాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసి తదనుగుణంగా బదిలీలకు చట్టం చేసి డీయస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామ కాలు జరగనున్నాయి. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమం కొనసాగనుం డడంతో చాలా మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కనున్నాయి.

ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) నారా చంద్రబాబు నాయు డు ప్రమాణ స్వీకార మహోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో నాగయ్య కళాక్షేత్రంలో ఉ.10 గం.లకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. దీనితో పాటు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు వీక్షించేలా మండల స్థాయిలో మండల పరిషత్ మీటింగ్ హాల్ లలో లేదా కమ్యూనిటీ హాల్ లలో, నియోజక వర్గాల్లో గుర్తించిన పెద్ద హాల్ లేదా కళ్యాణ మండపం, మునిసిపల్ హాల్, తదితర వాటిలో ఏర్పాట్లు చేయాలని, గ్రామ పంచాయతీ స్థాయిలో కమ్యూనిటి హాల్ వంటి వాటిలో ప్రజలు ప్రత్యక్ష ప్రసారం వీక్షించే విధంగా టీవీ, ఇంటర్నెట్, డిష్ ఏర్పాటు ఉండాలని పండుగ వాతావరణములో ఈ కార్యక్రమము నిర్వహించాలని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు విరివిగా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలన్నారు. చిత్తూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అనగా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, జిల్లా, నియోజక వర్గ, డివిజనల్, మండల రెవిన్యూ కార్యాలయములు, మండల పరిషత్ కార్యాలయములు, గ్రామ స్థాయి కార్యాలయములు అన్ని విద్యుత్ లైటింగ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమమును విజయవంతం చేయడంలో జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు సమన్వయముతో పనిచేయాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం నకు సంబంధించి జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ప్రజలను మండల తహశీల్దార్, ఎంపీడీఓ లు సంబంధిత శాసనసభ్యులతో సమన్వయం చేసుకొని నియోజక వర్గాన్ని నాలుగు బస్సులు ఏర్పాటు తో విజయవాడకు నేడు రాత్రికి బయలుదేరుతాయని జిల్లా నుండి ఏడు నియోజకవర్గాల సంబంధించి 28 బస్సులు బయలుదేరడం జరుగుతుందని ప్రతి బస్సు కు ఒక అధికారిని నియమించి వారిని జాగ్రత్తగా తీసుకు వెళ్లడం తోపాటు వారిని తిరిగి స్వస్థలాలకు చేర్చే బాధ్యత అధికారికి అప్పగించడం జరిగిందని ఈ బాధ్యతను అధికారులు అప్రమత్తంగా నిర్వహించాలన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మైనారిటీ సెల్ జాతీయ ప్రొటెక్టర్‌గా మగ్దూమ్ మొహిద్దీన్

విశాలాంధ్ర - గూడూరు : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మైనారిటీ సెల్ జాతీయ ప్రొటెక్టర్ గా ఎంఎఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మగ్దూమ్ మొహిద్దీన్ ఎంపికయ్యారు. ఆ మేరకు మంగళ వారం కమిషన్ జాతీయ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ హెచ్ఎండీ. ముజాహిద్ మగ్దూమ్ మొహిద్దీన్ కు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ స్థాయిలో మైనారిటీ హక్కుల సాధన కోసం ప్రొటెక్టర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ వ్యాప్త ంగా మైనారిటీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మైనారిటీ సెల్ జాతీయ ప్రొటెక్టర్ గా మగ్దూమ్ మొహిద్దీన్ ఎంపికవడం పట్ల ఆయన సన్నిహితులు, స్నేహితులు, అభిమానులు అభినందనల జల్లులు కురిపిస్తున్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

సత్యవేడు కెనరా బ్యాంక్ నూతన మేనేజర్ కుమార్

విశాలాంధ్ర-సత్యవేడు: తమ ఖాతాదాలకు ఎల్లవేళలా మెరుగైన సేవలు అందిస్తామని తిరుపతి జిల్లా సత్యవేడు కెనరా బ్యాంక్ నూతన మేనేజర్ కుమార్ స్పష్టం చేశారు.కెనరా బ్యాంకు మేనేజర్గా కుమార్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు.తమ బ్యాంకుకు వచ్చే ప్రతి ఖాతాదారులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామన్నారు.ప్రస్తుతం కెనరా బ్యాంక్ సత్యవేడు శాఖ 73 కోట్ల రూపాయల టర్నోవర్తో నడుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.బంగారు రుణాలు 8.9 శాతం,గృహ రుణాలు 8.5 శాతం,వెహికల్ రుణాలు 11.5 శాతం తక్కువ వడ్డీతో రుణాలను నిబంధన మేరకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.అలాగే డ్వాక్రా సంఘాలకు కూడా అవసరమైన రుణాలను మంజూరు చేయడానికి తమ బ్యాంకు సిద్ధంగా ఉందన్నారు.కాగా నూత నంగా బాధ్యతలు స్వీకరించి న బ్యాంక్ మేనేజర్ కుమార్ తూర్పుగోదావరి జిల్లా కోటనం దూరు కెనరా బ్యాంకు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

మున్సిపాలిటీ సాధారణ సమావేశం

- పారిశుధ్య సక్రమంగా లేదన్న కౌన్సిలర్లు

- బఫర్ జోన్‌లో నిర్మాణాలపై చర్యలు ఎక్కడా

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మునిసిపల్ కౌన్సిల్ సమావే శం మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ లో జరిగింది, షరా మామూలుగానే ముందు అజండా లోని 7 అంశాలను చదివి వినిపించారు .వాటికి కౌన్సిలర్లు ఆమోదం తెలియ జేశారు ,అనంతరం మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ సమస్యల పై కౌన్సిల్ సభ్యులు మాట్లాడాలని కోరారు,బఫర్ జోన్ పరిధి లో నిర్మాణాలు చేస్తుంటే మునిసిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ కో అప్షన్ సభ్యుడు కలత్తూరు సునీల్ రెడ్డి ప్రశ్నించడం జరిగింది ,అలాగే మునిసిపల్ హెల్ప్ లైన్ నెంబర్ ఎందుకు పనిచేయడం లేదంటూ అధికారులను నిలదీయడం తో వెంటనే చర్యలు తీసుకుంటామని కమీషనర్ చెల్లు గంగాప్రసాద్ తెలియజేసారు, పారిశుధ్య లోపం పై కూడా కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు, ఎన్నికల డ్యూటీల కారణముగా పారిశుధ్యం పై దృష్టి పెట్టలేదని ఇకపై సరిచేస్తామని అధికారులు తెలిపారు, మార్కెట్ సెంటర్లో సిమెంట్ రోడ్డును అసంపూర్తిగా వదిలేయడం వల్ల మమ్మల్ని దెబ్బతీసిందని వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు ,కౌన్సిలర్లకు ఎక్కడా విలువ ఇవ్వడం లేదని ఓ కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేసింది,ప్రతి శాఖా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలర్లకు పరిచయం చేయడం జరుగుతుం దని చైర్మన్ తెలియజేసారు.వినాయకుని గుడి సెంటర్లో ఉన్న కాలువ కల్వర్ట్ ను కూడా వెంటనే మరమత్తులు చేయడానికి ప్రతిపా దనలు సిద్ధం చేస్తున్నట్లు కూడా చైర్మన్ శ్రీమంత్ రెడ్డి తెలియజేసారు.

డిఆర్ఓకు సమర్పించిన వినతిపత్రం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కల్కి ఆక్రమణ భూములను తక్షణమే రైతులకు స్వాధీనపరచాలని , 16 సంవత్సరాలుగా నష్టపరిహారంగా 60 లక్షలు కల్కి చేత ఇప్పించాలని డిమాం డు చెయ్యటం జరిగింది.మా భూమిని మాకు ఇప్పిం చండి. ఎప్పుడు ఇప్పిస్తారు.ఎన్నిసార్లు ఇలా రావాలి.ఇకనైనా పట్టించు కోండి అంటూ వరదయ్యపాలెం మండలం, బత్తల వల్లం గ్రామానికి చెందిన కే ముని చంద్రశేఖర్, రాజయ్య లు. వినతి పత్రంసమర్పించడంజరిగింది. ఈకార్యక్రమంలోపీపీహేతువా దసంఘంఅధ్యక్షుడునార్నేవెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

టెండరు ప్రకటన

పంచాయితీరాజ్ క్వాలిటీ అసూరన్సు & క్వాలిటీ కంట్రోల్ సబ్ - డివిజన్, తిరుపతి ఆఫీసునకు (ఏప్రిల్ 2024 - మార్చి 2025) బాడుగ వాహనము కావలెను. టెండరులో పాల్గొనదలచిన వారు ఈ క్రింది చిరునామాను సంప్రదించవలెను.

షెడ్యూల్ తీసుకొను తేదీ: 12.06.2024 నుండి 26.06.2024 సాయంత్రం 3.00 గం॥ల వరకు

షెడ్యూల్ చివరి తేదీ: 27.06.2024 నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు

షెడ్యూల్ తెరచు సమయం & తేదీ: 27.06.2024 మ॥ 4.00 గం॥ల వరకు

అడ్రస్సు: డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజిలెన్స్ & క్వాలిటీ కంట్రోల్ (పి.ఆర్) సబ్ - డివిజన్, చెన్నారెడ్డి కాలనీ, తిరుపతి.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం జరగనున్న ప్రమాణ స్వీకారానికి కార్వేటినగరం మండలం నుంచి తెలిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మంగళవారం కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్ నాగేశ్వర రాజు, చెంగల్రాయల్ యాదవ్ మండడి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గెలవడం తోనే అమరావతి రాజధాని పనులు ప్రారంభమైందని, ఇంకా మంచి రోజులేనని వివరించారు. చంద్రబాబు నాయుడు జిందాబాద్, డాక్టర్ థామస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రమాణ స్వీకారానికి టిడిపి నాయకులు రవి యాదవ్ సోమశేఖర్ యాదవ్ ధనుంజయ రాజు పవన్ కుమార్ దాసరి గణేష్ రాధాకృష్ణ యాదవ్ పొద్దుటూరి రాజా, సురేష్ రెడ్డి మునిరాజు లోకేష్ ముని కుమార్ వెంకటప్రసాజు, పట్టెం బాలాజీ విజయ్ కుమార్ రెడ్డి ముని చంద్ర, మునిరాజు, కే ప్రసాద్, కుప్పారెడ్డి, తదితరులు బయలుదేరి వెళ్లారు.

అయోధ్యకాండ అఖండ పారాయణం

విశాలాంధ్ర- తిరుపతి : లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై మంగళవారం ఉదయం జరిగిన 11వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది.అయోధ్యకాండలోని 40 నుండి 44వ సర్గ వరకు మొత్తం నాలుగు సర్గల్లో 159 శ్లోకాలు, యోగవాశిష్టం మరియు ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 184 శ్లోకాలను పారాయణం చేశారు.ధర్మగిరి వేద పాఠశాల పండితులు డా. రామానుజాచార్యులు, శ్రీ అనంత గోపాలకృష్ణ, డా. మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ శ్రీనివాస్ బృందం "శ్రీరామ నీనామ మేమిరుచిరా ఓరామ నీనామ మెంతరుచిరా.... " అనే కీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, "రామ రామ యనరాదా రఘుపతి, రక్షకుడని వినలేదా .." అనే నామ సంకీర్తనను చివరిలో రసరమ్యంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటి చైర్మన్ పదవికి మధు రెడ్డి రాజీనామా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి ముగిసిన రోజునే ఆ పదవి నుంచి వైతొలగానని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జ్ఞానంబ వారి దాస్..(మధు రెడ్డి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో 2023మార్చి 24 తేదీన శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో నేను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి మార్కెట్ కమిటీ అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టి శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పరచానని చెప్పారు. తనకు ఒక ఏడాది మాత్రమే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడంతో 2024మార్చి 24 పదవికాలం ముగియడంతో తను తన పదవి నుంచి ఆరోజు వైతొలగిపోయానని ఆ రోజు నుంచి శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ సంబంధించిన ఎటువంటి విషయాలను జోక్యం చేసుకోకుండా, తన కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ప్రస్తుతం ఒక సామాన్యుడిలా జీవనం సాగిస్తున్నానని ఓ ప్రకటనలో తెలిపారు.

పోలీస్ సాంకేతిక నిపుణులతో సమీక్ష సమావేశం

మీసేవ ఫిర్యాదులు, సైబర్ క్రైమ్ ఫిర్యాదులపై సకాలంలో స్పందించి సత్వర న్యాయం చేయాల్సిన బాధ్యత మనదే.
ప్రతి ఒక్కరూ తమ అత్యుత్తమ పనితీరుతో పోలీస్ శాఖ ప్రతిష్టతను పెంచాలని ఆదేశాలు.
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర- తిరుపతి : మంగళవారం నాడు ఉదయం స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ నందు కంట్రోల్ రూమ్ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది మరియు సైబర్ సెల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతి ఒక్కరి పనితీరును సమీక్షించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సకాలంలో సద్వినియోగ పరుచుకుని నేర చేదనలో కీలక పాత్ర పోషించాలని దిశ నిర్దేశం చేశారు. ఐటీ కోర్ నిపుణులు తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ల ఆపరేటర్లకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఏ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించి పోలీసుల పనితీరుపై ప్రభావం చూపకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఆదేశించారు.సైబర్ క్రైమ్ జరిగిన తర్వాత గోల్డెన్ అవర్స్ (24 గంటలు) లోగా అందిన సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి అపహరించబడిన నగదు వెంటనే బాధితులకు రిఫండ్ అయ్యేలాగా పనిచేయాలని సూచించారు.మొబైల్ హంటు పనితీరు బాగానే ఉందని ప్రశంసిస్తూ, ఇంకా మెరుగైన ఫలితాల కోసం సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగపరచుకొని, ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ రూమ్ కు, సైబర్ క్రైమ్ ఆఫీసుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను విని సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, తద్వారా బాధితుల యొక్క మన్ననలను పొందాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకట్రావు పరిపాలన, ఎస్బి డీఎస్పి వెంకటాద్రి, సిఐలు శ్రీనివాసులు కంట్రోల్ రూమ్, అమర్నాథ్ రెడ్డి సోషల్ మీడియా వాచ్, ఆర్ ఐ రమణారెడ్డి వెల్ఫేర్ మరియు కమాండ్ కంట్రోల్ రూమ్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాయుడుపేట పురపాలక సంఘం సాధారణ సమావేశం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ సమావేశ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సమావేశము నందు అజెండా కాపీను మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి కౌన్సిల్ ముందుంచారు. 2024- 2025 సంవత్సరాలకు గాను, ప్రజాఅవసరాలకు అవసరమైన పారిశుధ్య నిర్వహణ,మంచినీర్ని సౌకర్యం,వీధిదీపాలు,ఉద్యోగస్తుల జీతభత్యాలు,వాహనాల నెలసరి అద్దెలు సంబంధించి గుంటూరు మున్సిపల్ పరిపాలన శాఖ సంచాలకులు అనుమతుల కొరకు ఈసమావేశం ఏర్పాటు చేయబడిందని కమిషనర్ తెలిపారు.నాయుడుపేట పట్టణమునందు బీడీకాలనీ నందు రూ 230000 తో ఒక బోర్వెల్,పి వి సి పైప్ లైన్, బాలాజీగ్రీన్ సిటీ నందు 4లక్షల50వేల హృదయంతో రెండు బోర్వెల్ లు,పి వి సి పైప్ లైన్లు,గరిడివీధి,బోయవానివీధి నందు సుమారు తొమ్మిది లక్షల విలువైన సి.సి.రోడ్లు నిర్మాణానికి అంచనాలు ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ వారు సిద్ధంచేసి ఉంచామని తెలిపారు. ప్రజాఅవసరాల దృష్ట్యా ఈపనులను జనరల్ ఫండ్ నుంచి మంజూరయ్యేలా కౌన్సిల్ అనుమతి కోరుతున్నామని ఆయన తెలిపారు. నామినేషన్ పద్ధతి ద్వారా ఈ పనులు అనుమతి అందేలా కౌన్సిల్ తీర్మానించింది. 25 మంది కౌన్సిలర్లకు గాను, ఒక్క తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ తో పాటు,16 మంది కౌన్సిలర్లు,ఒక్క కో ఆప్షన్ సభ్యులు ఈ సమావేశం నందు పాల్గొని కౌన్సిల్ ముందుంచిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మకౌన్సిలర్లు షేక్ షబ్బీర్,ధారా రవి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ మార్క్ డ్రిల్ నిర్వహించిన ఏజి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగంగా ప్రతిస్పందించే తీరును మెరుగుపరిచే ప్రయత్నంలో ఇండియన్ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజీడీ) విభాగంలో ప్రముఖ సంస్థ ఏజి పి ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో లెవల్ 3 మాక్ డ్రిల్‌ని విజయవంతంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యంలోని కంపెనీ కోకో స్టేషన్‌లో ఈ డ్రిల్ నిర్వహించారు. ఈ డ్రిల్ ప్రాథమిక లక్ష్యం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపిలు) గురించి అవగాహన పెంచడం , ఎమర్జెన్సీకి ముందు, అనంతర దశలలో ప్రతిస్పందన విధానాల ప్రభావాన్ని అంచనా వేయడం.ఈ సందర్భంగా గాజులమండ్యం ఎస్ఐ సునీల్ మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరికీ తగిన అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్‌లు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, ముఖ్యంగా సిఎన్‌జి వాహనం గ్యాస్ లోడ్‌తో రోడ్డుపై ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన తో పాటుగా అగ్నిమాపక సిబ్బంది మరియు ఫ్యాక్టరీ కార్మికులు నొక్కి చెప్పారు. ఆ సంస్థ డిఫిటి రీజ నల్ సందీప్ మెస్త్రి మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏజి పి ప్రథమ్ సంస్థ ఈ మాక్ డ్రిల్‌ను నిర్వహించిందన్నారు. ఈ మాక్ డ్రిల్‌లో ఆ సంస్థ ప్రతినిధులు శీను, రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్, సేఫ్టీ ఆఫీసర్ శబరి బాబు, గాజులమండ్యం పోలీసు శాఖ, తిరుపతి అగ్నిమాపక శాఖ ఫ్యాక్టరీల శాఖతో సహా స్థానిక అధికారులు కూడా పాల్గొన్నారు.

కల్తీ మందుచేసి టమాట పంట నాశనం చేసిన గుర్తుతెలియని దుండగులు

– నాలుగు లక్షలు నష్టం రావడంతో లబోదిబోమంటున్న రైతన్న!

విశాలాంధ్ర - పుంగనూరు: కల్తీ మందు చేసి టమాటా పంట నష్టమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది రైతన్న వై రవీంద్రనాథ్ రెడ్డి కథనం మెరకు వివరాలు ఇలా ఉన్నాయి తనకు ఉన్న నాలుగు ఎకరాల పొలంలో టమాట పంట ఏర్పాటు చేసుకోవడం జరిగింది అధిక దిగుబడి కొరకు పంటకు పట్టిన తెగుళ్ల నివారణ కొరకు పురుగుల మందు కలిపి పంటకు కొడదామనేలోగా తెలిసినవారు రావడంతో వారితో మాట్లాడిన తర్వాత ఆ పురుగుల మందును నాలుగు ఎకరాలలో ఉన్న టమాట పంటకు కొట్టడం జరిగిందన్నారు కానీ రెండు రోజుల తర్వాత పంట మొత్తం నాశనం కావడం జరిగిందన్నారు దీనితో వ్యవసాయ అధికారులను కలిసి నా పంటను పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు పంటను పరిశీలించి కల్తీ మందు పురుగుల మందులో కలపడం వలన ఇలా పంట నష్టపోయిందని వారు నాకు తెలియజేయడం జరిగిందన్నారు ఇలా పంట నష్టపోవడం వలన నాకు నాలుగు లక్షలు నష్టం రావడం జరిగిందన్నారు నాపై కుట్రపూరితంగా ఇలా కల్తీ మందు చేసి పంట నష్టం చేసిన వారిని వెంటనే గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నాం అన్నారు అదేవిధంగా నష్టపోయిన నన్ను వ్యవసాయ శాఖ అధికారులు ఆదుకుని నాకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించండి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం రోజున చేయు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించే విధంగా జిల్లా పాలనధికారి షాన్మోహన్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మున్రెడ్డి తెలిపారు అదేవిధంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు ఎల్ఈడి స్క్రీన్ మీద ప్రత్యక్ష ప్రసారాలు చూపడం జరుగుతుందని ప్రజలందరూ యోకాశాన్ని సద్వినియం చేసుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చూడాలని కోరుతున్నామన్నారు.

స్విమ్స్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో

శ్రీ సిటి నందు నిర్వహించిన స్వచ్చంద రక్తదాన శిభిరం విజయవంతం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) బ్లడ్ బ్యాంక్ విభాగం ఆధ్వర్యంలో సత్యవేడు ఐఎంఐ, సిసిఐ క్రిటికల్ ఇంజనీరింగ్, శ్రీ సిటి నందు 11.06.2024వ (మంగళవారం) మధ్యాహ్నం 3.00 గం?లకు స్వచ్ఛంద రక్తదాన శిభిరంను విజయవంతం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.సత్యవేడు మండలం శ్రీ సిటి సుధారాణి పర్వత రెడ్డి , ఎగ్జిక్యూటివ్ అడ్మిన్, ఐఎంఐ, సిసిఐ క్రిటికల్ ఇంజనీరింగ్ వారి అభ్యర్ధన మేరకు నిర్వహించబడుతున్న ఈ రక్తదాస శిభిరంనకు పరిసర ప్రాంత ప్రజలు ఈ శిభిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు.అనంతరం రక్తదాన శిభిరంను నిర్వహించుటకు అంగీకరించిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పై స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని స్విమ్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 40 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా అందులో 36 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో డా.సురేష్ బాబు, డా. రవికాంత్ నర్సింగ్ సిబ్బంది కె. రమాదేవి, చంద్రకళ టెక్నిషియన్లు కె.శ్రీదేవి. ఇ.వినోద్ కుమార్, ఎం. ఎస్. డబ్ల్యూ, బి. శ్రీదేవి తదితరలు పాల్గొన్నారు.

'కందన్, మెగూమి పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దు'

– ఎంఈవో అంబటి బాలయ్య

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని కందన్, మెగూమి ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో విద్యార్థులను చేర్చవద్దని మండల విద్యాశాఖాధికారి అంబటి బాలయ్య కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కందన్, మెగూమి ఇంగ్లీషు మీడియం పాఠశాలల వారు తమ గుర్తింపును రెన్యువల్ చేసుకోవాల్సి ఉందన్నారు. గడువు ముగిసి పోయినా వారు తమ పాఠశాలలకు రెన్యువల్ చేసుకోక పోవడంతో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ ఆదేశాల మేరకు తాము చర్యలు తీసుకుంటున్నట్లు అంబటి బాలయ్య తెలిపారు. గుర్తింపులేని పాఠశాలల్లో చేర్చడం వలన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇది గమనించి కందన్, మెగూమి పాఠశాలల్లో విద్యార్థులను చేర్చరాదని ఎంఈవో అంబటి బాలయ్య సూచించారు.

బాలబాలికలు విధిగా బడిలో ఉండాలి

పనిలో పెట్టకుంటే చర్యలు : డిఎస్పి ఉమామహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : బాల్యం ఉండాల్సింది బడిలో.. వీదిలో, కర్మాగారాలలో కాదని, కావున ప్రతి బాలుడు, బాలిక విధిగా బడిలో చదువుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రో.చైల్డ్ గ్రూప్ అండ్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ సిఆర్ఎఫ్ పిలుపునిచ్చింది. అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్బంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రో.చైల్డ్ గ్రూప్ అండ్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (సిఆర్ఎఫ్)వారి పిలుపు మేరకు ప్రగతి సంస్థ ఆద్వర్యంలో శ్రీకాళాహస్తి డి. ఎస్ పి . ఉమామహేశ్వర రెడ్డి బాల కార్మిక వ్యతిరేక దినోస్థవ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో బాగంగా డి. ఎస్. పి. మాట్లాడుతూ చిన్నారులతో పని చేయించటం నేరం, ఎవరైనా పిల్లలను తమ స్వలాభం కోసం పనిలో పెట్టుకుంటే వారికి చట్ట పరమైన శిక్షలు వర్తిస్తాయని తెలిపారు. పెద్ద పెద్ద కర్మాగారాలలో పని చేయడం వల్ల పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోయి, ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. పిల్లలు వారి బాల్యాన్ని చదువుకు మాత్రమే అప్పగించాలి కాని పనికి కాదు. ఇకమీదట ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే వారికి శిక్ష తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రగతి సిబ్బంది ప్రభాకర్, రామచంద్ర, సి. సి. లు శివకుమార్, విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రమాణస్వీకార విజయోత్సవ ర్యాలీకి తరలి రాండి!

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని చేజెక్కించుకుని బుధవారం రోజున ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ర్యాలీకి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో తరలిరావాలని కోరడం జరిగింది ఈ ర్యాలీని పట్టణంలోని తూర్పు మగసాల నుండి ఎం బి టి రోడ్డు మీదుగా గోకుల్ సర్కిల్ ఎన్టీఆర్ విగ్రహం వరకు జరుపబడునని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి తెలిపారు ఎన్టీఆర్ సర్కిల్ నందు రాష్ట్ర అధికారుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరడం జరిగింది.

తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్ డాక్టర్ శిరీష

విశాలాంధ్ర - తరుపతి: గంగమ్మ జాతర తర్వాత వచ్చే మూడోవ మంగళవారం అమ్మవారిని పండ్లుతో ప్రత్యేక అలంకరణ.. శ్రీ శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష.ఈ.ఓ. మమత, అర్చకులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్ధప్రసాదాలు అందజేశారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తికి చెందిన పలువురు నేతలు మంగళవారం తరలి వెళ్లారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ప్రమాణ స్వీకారానికి వెళుతున్నట్లు ఈ సందర్బంగా టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ తెలిపారు. నవ్యాంధ్ర నిర్మాణానికి నారా చంద్రబాబునాయుడు పెద్దపేట వేసే దిశగా అడుగులు వేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించే సాహసం, సమర్థత బాబు గారికే ఉందన్నారు. ప్రమాణ స్వీకారానికి వెళ్లిన వారిలో శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వ కార్యదర్శి వజ్రం కిషోర్, జగదీష్ నాయుడు, సీనియర్ నాయకులు కటికం సుబ్రహ్మణ్యం, పురుషోత్తం నాయుడు, మణికంఠ రెడ్డి, రాకేష్ చౌదరి, రాజేష్, లక్ష్మీనారాయణ గుప్తా తదితరులు ఉన్నారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన నైనారు శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అభివృద్ధి మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు మంగళవారం రోజున ఎన్డీఎ కూటమి ముఖ్యమంత్రి గా చంద్రబాబును ఎన్నుకున్న శుభసందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ లో పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఏపీఈఏపీసెట్‌లో నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రతిభ

– రాష్ట్ర స్థాయిలో 151వ ర్యాంకు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ వారు మంగళవారం విడుదల చేసిన ఏపీఈఏపీ సెట్ లో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 151వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచాడు. ఇక నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ఈ నెల 9వ తేదీ ఆదివారం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో ఇతడు జాతీయ స్థాయిలో జనరల్ విభాగంలో 1,620వ ర్యాంకు సాధించాడు. ఏప్రిల్ 25న ఎన్టీయే వారు విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి జాతీయ స్థాయిలో జనరల్ విభాగంలో 99.99 పర్సంటైల్ తో 253వ ర్యాంకు సాధించిన సంగతి తెలిసిందే. ఈ విద్యార్థి రాజమండ్రిలోని తిరుమల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. యశ్వంత్ కుమార్ రెడ్డి తల్లి గోడవర్తి ప్రవీణ పెళ్లకూరు మండల వ్యవసాయశాఖ అధికారిణిగా... తండ్రి నాగోలు సురేంద్రరెడ్డి తొట్టంబేడు మండల వ్యవసాయశాఖ అధికారిగా పని చేస్తున్నారు. యశ్వంత్ రెడ్డి ప్రాథమిక దశ నుంచి ఎంతో క్రమశిక్షణతో చదివి ఈ ర్యాంకు సాధించాడు. యశ్వంత్ కుమార్ రెడ్డికి జేఈఈ అడ్వాన్స్ డ్ లో జనరల్ విభాగంలో జాతీయ స్థాయిలో 1,620వ ర్యాంకు... ఏపీఈఏపీ సెట్ లో రాష్ట్ర స్థాయిలో 151వ ర్యాంకు రావడం పట్ల అతని తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు, పలువురు అభినందించారు. శ్రీకాళహస్తి ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటిన నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరుకున్నారు.

ఆరోగ్య పరిపాలన వైద్య సేవ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర- సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య పరిపాలన వైద్య సేవ అసోసియేషన్ సత్యవేడు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎన్ సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో ఏపీ హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.హంస జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఎన్నికల అధికారిగా,ఉపాధ్యక్షులు గీతారాణి సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఈ నేపథ్యంలో దాసు కుప్పం పీహెచ్సీలో ఎంపిహెచ్ఈఓగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం హంస సత్యవేడు తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా,చిన్నపాండూరు,నాగలాపురం పీహెచ్సీ ఎంపిహెచ్ఎలుగా పనిచేస్తున్న శాంతి,కుమారి ఉపాధ్యక్షు లుగా ఎన్నికయ్యారు.సెక్రటరీగా వరదయ్యపాలెం పీహెచ్సీ హెల్త్ అసిస్టెంట్ గవాస్కర్, ట్రెజరర్గా సత్యవేడు సిహెచ్సి సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా వరదయ్యపాలెం పిహెచ్సి ల్యాబ్ టెక్నీషియన్ సెబాస్టియన్,మహిళా సెక్రటరీగా సచివాలయ ఏఎన్ఎం సహాయమేరి,కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏఎన్ఎం శ్రీదేవి,జాయింట్ సెక్రటరీలుగా ఏఎన్ఎంలు కె.సుమతి,ఎమ్. భార్గవి,డి.రోస్లిన్లను ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వెంకటరమణ,ఏఎన్ఎం రేణుక,ఎంపిహెచ్ఎలు ఇంద్రాణి,యమున,షణ్ముగనాథ్,కామేశ్వరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రాజా మాట్లాడుతూ హంస అసోసియేషన్ బలోపేతానికి వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేయాలి అన్నారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను,వారి డిమాండ్లను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత అసోసియేషన్పై ఉందన్నారు.అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా మెరుగైన సేవలను అందించాలన్నారు.తదనంతరం హంస సత్యవేడు తాలూకా యూనిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు అభినందించారు.ఈ క్రమంలో వైద్యారోగ్య ఉద్యోగులు జిల్లా అధ్యక్షుడు రాజా,సెక్రటరీ టాటాబాయ్లను నూతన కార్యవర్గ సభ్యులు పలువురు పూలమాలవేసి సార్వత సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి డి.భాస్కర్,కార్యనిర్వాహక కార్యదర్శి గిరిశ్రీనివాస్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెంగాలమ్మకు మొక్కులు తీర్చుకున్న చంద్రగిరి మహిళలు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్డీఏ కూటమి భారీ విజయం, చంద్రగిరిలో పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు విజయంతో చంద్రగిరి మండలం నరశింగాపురం, రెడ్డివారిపల్లెకు చెందిన మహిళలు సూళ్లూరుపేటలోని చెంగాలమ్మ మాతాపరమేశ్వరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికలకు ముందు నరశింగాపురం రెడ్డివారిపల్లెకు చెందిన మహిళలంతా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ మాతా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని చంద్రగిరిలో పులివర్తి నాని చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా దగ్గుమల్ల ప్రసాదరావు గెలుపొందాలని కోరుకున్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో వారు కోరిన కోరికలు ఫలించి కేంద్రంలో, రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి విజియం సాధించటం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుండటం చంద్రగిరి శాసనసభ్యులుగా పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా దగ్గుమల్ల ప్రసాదరావు గెలుపొందటంతో వారు మొక్కుకున్న మొక్కులను మంగళవారం సూళ్లూరుపేటలోని చంగాలమ్మ అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. చెంగాలమ్మ మాతా పరమేశ్వరి ఆలయం చేరుకున్న మహిళలకు రెడ్డివారిపల్లి మాజీ సర్పంచ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు నాయకుడైన శివ కోటీశ్వర్ రెడ్డి వారికి సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తన సొంత పంచాయతీ పక్క పంచాయతీల నుండి వచ్చిన మహిళలను ఆయన సాంప్రదాయబద్ధంగా రవిక పసుపు కుంకుమలు తో సారె అందించి సాగనంపటంతో ఆ మహిళల్లో ఆనందానికి అవధలే లేవు. శివ కోటీశ్వర్ రెడ్డి చొరవతో తాము చెంగాలమ్మ అమ్మవారిని మనస్ఫూర్తిగా దర్శించుకోవడం జరిగిందని మహిళలు ఆయనకి అభినందనలు తెలియజేశారు. సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

తడలో విచ్చలవిడిగా రీసైక్లింగ్ ప్లాంట్లు

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్ల నిర్వహణ

విశాలాంధ్ర - తడ : తడ మండలంలో జాతీయ రహదారి వెంబడి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా రీసైక్లింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసినా ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. జాతీయ రహదారి వెంబడి తడ నుండి రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పన్నెంగాడు వరకు పదుల సంఖ్యలో ఈ రీసైక్లింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నారు. కానీ ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ పేరుతో జాతీయ రహదారి పక్కనే ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను నిల్వ చేస్తున్నారు కానీ ప్రభుత్వ అధికారులు మాత్రం ఈ ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్లపై నిఘా ఉంచకపోవడం వల్లనే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి . జనసంచారం లేని ప్రదేశాలు, విశాలమైన కాళీ ప్రదేశాలలో ఏర్పాటు చేయవలసి వుంది, ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, జీఎస్టీ, ఫైర్ మరియు పోలీసు పంచాయతీ కార్యాలయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు పొంది ఉండాలి ఈ నిబంధనలు పాటిస్తున్నారా అని ప్రభుత్వ అధికారులు పర్యవేక్షించవలసి ఉన్నా మామూళ్ల మత్తులో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. జరగరాని ప్రమాదాలు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం చేతులు కాలాక ఆకులు పట్టుకున్న రీతిలో అధికారులు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఈ రీసైక్లింగ్ ప్లాంట్లు ఉన్న ప్రదేశాలను పరిశీలించి వారికి సరైన అనుమతులు ఉన్నాయా అంటూ పరిశీలించవలసిన పరిస్థితి ఎంతైనా ఉందని తడ మండలం వాసులు ఆరోపిస్తున్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - దొరవారి సత్రం :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా విజయవాడలోని అమరావతిలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. టీడీపీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి సుమారు 200 మంది పైగా ప్రమాణ స్వీకారోత్సవానికి కార్లు బస్సుల్లో బయల్దేరారు. జోహార్ ఎన్టీఆర్, జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డీ ప్రజలను రెచ్చగొట్టడం మానుకో

విశాలాంధ్ర - బాకరాపేట: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని చిన్నగొట్టిగల్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. చిన్న గొట్టిగల్లులో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత వైఎస్ఆర్ పార్టీ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయని, అయితే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అటువంటివి ఏమీ జరగవన్నారు. అయితే ఫలితాలు వచ్చిన మూడు రోజుల్లో ఏదో జరిగిపోయినట్టు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఊరువాడ తిరగడం హాస్యాస్పదమన్నారు. సోమవారం ఆయన బాకరాపేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారని ఇటువంటి చిల్లర రాజకీయాలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మానుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల రూరల్ మండలంలో పేద ల ఇల్లు కూల్చు తున్నప్పుడు పులి వర్తి నాని సతీమణి సుధారెడ్డి అడ్డుపడితే పోలీసులతో గాయపరిచినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత కౌంటింగ్ వెళుతున్న సమయంలో మా నాయకుడు పులివర్తి నాని ని చంపే ప్రయత్నం చేసినప్పుడు ప్రజాస్వామ్మం గుర్తు రాలేదా, అలాగే 37 మందిపై అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? 10 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఇలా నిందలు వేయడం తగునా అని విమర్శించారు. వైకాపా నాయకులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని వారి జోలికి తెలుగు దేశం పార్టీ వారు రారని అయితే మాపై కి వస్తే మాత్రం చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర స్థాయి జూలై 24,25,26 తారీఖుల్లో శిక్షణా తరగతులు

విశాలాంధ్ర -తిరుపతి : జూలై 24,25,26 తారీఖుల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు హార్స్ లీ హిల్స్ నందు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు నేడు మదనపల్లి భవన్లో కరపత్రాలను ఆవిష్కరించి తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 500 మంది మున్సిపల్ వర్కర్స్ ప్రతినిధులు ఈ వైజ్ఞానిక శిక్షణా తరగతులకు హాజరౌతారన్నారు. ఈ శిక్షణా తరగతులు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి భవిష్యత్ ఉద్యమాలకు వేదికౌతాయన్నారు. ఈ శిక్షణా తరగతులు బోధించడానికి కార్మిక వర్గంలో నిష్ణాతులైన అధ్యాపకులు హాజరౌతారని తెలిపారు.ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి. సురేష్, జిల్లా నాయకులు ముబారక్,మస్తాన్, పట్టణ కార్యదర్శి నాగా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాటగంగమ్మ జాతర

విశాలాంధ్ర - కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని బీకాలనీ సమీపంలో పచ్చికాపల్లం రోడ్డుపై వెలసి ఉన్న శ్రీబాటగంగమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి జాతరను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని అర్చకులు సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమంలో భాగంగా భక్తులు ఆలయ ఆవరణంలో భక్తి శ్రద్ధలతో పొంగళ్లు వండి, పిండి దీపాలు వెలిగించి నైవేద్యం సమర్పించారు. అదే విధంగా మొక్కులున్న భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు, కర్పూరహారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే బీసీ కాలనీ వీధులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర- తిరుపతి : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్, ప్రధాన అర్చకులు శ్రీ సూర్యకుమార్ ఆచార్యులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివ, అర్చక బృందం పాల్గొన్నారు.జూన్ 16న అంకురార్పణ అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు జూన్ 16వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది.వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి.17-06-2024 ఉదయం - ధ్వజారోహణంసాయంత్రం - పెద్దశేష వాహనం18-06-2024ఉదయం - చిన్నశేష వాహనంసాయంత్రం - హంస వాహనం19-06-2024ఉదయం - సింహ వాహనంసాయంత్రం - ముత్యపుపందిరి వాహనం20-06-2024ఉదయం - కల్పవృక్ష వాహనంసాయంత్రం - కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం21-06-2024 ఉదయం - మోహినీ అవతారంసాయంత్రం - గరుడ వాహనం22-06-2024ఉదయం - హనుమంత వాహనంసాయంత్రం - గజ వాహనం23-06-2024ఉదయం - సూర్యప్రభ వాహనంసాయంత్రం - చంద్రప్రభ వాహనం24-06-2024ఉదయం - రథోత్సవంసాయంత్రం - అశ్వవాహనం25-06-2024ఉదయం - చక్రస్నానంసాయంత్రం - ధ్వజావరోహణంబ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. జూన్ 20వ తేదీ సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. రూ.500/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డు, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

చంద్ర బాబు నాయుడు ప్రమాణస్వీకారానికి నియోజకవర్గ ప్రజలు

విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేపడుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం గంగరవం, పెద్దపంజాని, పలమనేరు లకు చెందిన ప్రజలు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రభుత్వం తరఫున అధికారికంగా నాలుగు బస్సుల్లో పలమనేరు నుండీ మంగళవారం బయలుదేరారు. ఇందులో భాగంగా పలమనేరు తహసిల్దార్ రంగనాయకులు పూజలు చేపట్టి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కాగా అధికారికంగా వెళ్తున్న ఈ వాహనాలకు టోల్గేట్ నందు ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, న్యాయవాదుల భార్ అసోషియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి, సీనియర్ న్యావాదులు ఎల్. భాస్కర్, లక్ష్మణ్, జగదీష్ లతో పాటు తెదేపా నేతలు గిరిబాబు, దీపికా కృష్ణమూర్తి, నాగరాజు, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు .

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - పాకాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించేందుకు పాకాల మండలంలోని తెలుగు తమ్ముళ్ళు భారీ ఎత్తున కృష్ణాజిల్లా గన్నవరం తరలి వెళ్లారు. మంగళవారం సాయంత్రం అధిక సంఖ్యలో టిడిపి, జనసేన నాయకులు స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్దకు చేరుకుని భారీ ఎత్తున టపాకాయలు పేల్చి అనంతరం బస్సులలో, కార్లలో గన్నవరం బయలుదేరి వెళ్లారు

తొలకరి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

-జిల్లా పశుసంవర్ధకశాఖసహాయ సంచాలకులు డాక్టర్ ప్రభాకర్

విశాలాంధ్ర - కార్వేటినగరం: తొలకరి వర్షాల్లో వ్యాపించే వ్యాధుల పట్ల పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు మాట్లాడుతూ వర్షా కాలంలో పశువులకు సోకే గొంతువాపు, జబ్బవాపు, చిటుకు వ్యాధులు వంటి ప్రాణాంతకమైన వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించే వాటికి సంబంధించిన వ్యాక్సిన్లు వేయాలని సూచించారు. పశువులు మరణించకుండా తగు జాగ్రతలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జూన్, జూలై నెలల్లో వ్యాపించే వ్యాధులు చాలా ప్రమాధకరమని తెలిపారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, సిబ్బంది యొక్క పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ హేమకుమార్, పశువైద్య సిబ్బంది రమేష్, పలువురు పాల్గొన్నారు.

నేడు తిరుమలకు సీఎం చంద్రబాబు రాక

రాత్రి తిరుమలలో బస.. రేపు ఉదయం వెంకన్న దర్శనం

విశాలాంధ్ర - తిరుమల : రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం వెంకన్న ఆశీస్సుల కోసం నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి కుటుంబ సమేతంగా తిరుమలకు రానున్నారు. సాయంత్రం 6 గంటలకు తాడేపల్లి లోని ఉండవల్లి నుంచి బయలుదేరి 6:35 కి విజయవాడ ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. 6:45కు విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 7:45 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. 7:50 గంటలకు తిరుపతి ఎయిర్పోర్ట్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి రాత్రి 8:50 గంటలకు తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహాల ప్రాంతంలోని శ్రీ గాయత్రి నిలయం అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రికి తిరుమల లో బస చేసి గురువారం ఉదయం7:20 గంటలకు గాయత్రి నిలయం నుండి బయలుదేరి 7:30కు శ్రీవారి ఆలయం వద్దకు చేరుకుంటారు. 7:30 నుండి 8:00 గంటల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. ఉదయం 8:10కి బయలుదేరి 8:20కు గాయత్రి నిలయానికి చేరుకొని కాస్త విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం ఉదయం 9 గంటలకు అతిథి గృహం నుండి బయలుదేరి 10 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుని విజయవాడకు బయలుదేరి వెళ్తారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తడ : మండల పరిధిలోని మాంబట్టు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి అనారోగ్యం కావడం తో వైద్య ఖర్చుల కొరకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తడ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు .మాంబట్టు పంచాయతీ ఎన్ మ్ కండ్రిగ కు చెందిన చరణ్ కు అనారోగ్యం కారణంగా అపెండెక్స్ ఆపరేషన్ జరిగింది .ఆపరేషన్ కు ఎక్కువ మొత్తం లో డబ్బు ఖర్చు కావడం ,విద్యార్థి తండ్రి కి కూడా అనారోగ్యం కారణంగా కుటుంబ పోషణ కష్ట తరం కావడం తో వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుల ను సంప్రదించడం తో యూటీఎఫ్ ఆధ్వర్యం లో మండలం లోని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థి కుటుంబానికి 25 వేల రూపాయల నగదును అందజేసి ఆ విద్యార్థి నీ పరామర్శించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ బాబు మండల అధ్యక్షులు నవీన్ కుమార్ మరియు మండల కార్యవర్గ సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

పోలీసుల పర్యవేక్షణలో గంగజాతర

విశాలాంధ్ర - సోమల : సోమల లో గంగజాతర సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్కృష్ణారెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్.నరసింహులు గ్రామస్తులతో సోమల పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల ముగిసిన అనంతరం జరుగుతున్న గంగజాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాతరకు జిల్లాలో ని నలుమూలల నుండి అధిక సంఖ్యలో బంధువులు, భక్తులు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో జాతర లో అన్ని పార్టీల కు చెందిన వారు నిర్వహిస్తారని ఈ క్రమంలో ఎవ్వరు గాని కవ్వింపు చర్యలు కు పాల్పడ రాదని తెలిపారు. అలా ఎవరైనా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్పించారాదని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు సంయమనం పాటించాలని కోరారు. జాతర ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. జాతర ముగిసేవరకు ఎవ్వరు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు చేయరాదని తెలిపారు. అలా చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు

శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్న బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. విజయవాడ లోని దుర్గమ్మ తల్లి అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్రెడ్డికి ఆలయ ఇఓ రామారావు ఘన స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేపట్టారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం పలుకగా, ఆలయ ఇఓ అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గమ్మను దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వెంట రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు శ్రీకాళహస్తి టిడిపి నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి భరత్ రాజీనామా

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పదవికి కళ్యాణ్ భరత్ రాజీనామా చేశారు మంగళవారం ఈ మేరకు ఆయన మండల వైద్యాధికారిని పూజాకు వాట్స్అప్ ద్వారా రాజీనామా పత్రాన్ని అందించారు ఎన్నికల్లో వైకాపా పరాజయం పాలైన సందర్భంగా ఆయన చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పెద్దిరెడ్డి కుటుంబంతో

తన పయనం సాగుతుందని ప్రజా క్షేత్రంలో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఇన్ని రోజులు తనకు సహకరించిన అధికారులు ప్రజాప్రతినిధులు స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.

గంగజాతర జనసంద్రం

విశాలాంధ్ర – సోమల : సోమల లో గంగజాతర కు సర్వం సిద్ధం చేసినట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చేస్తున్న గంగజాతర ను ఈ మారు కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. గత మంగళవారం నాడు చాటు ప్రకటించారు. అనంతరం సోమల పరిసర ప్రాంతాల్లో బలిపోతు ను ఊరేగింపు చేస్తూ ప్రత్యేక పూజలను గ్రామ ప్రజలు నిర్వహించారు. వారం రోజుల అనంతరం అమ్మవారిని స్థానిక శివాలయం వద్ద ప్రతిష్టించి భక్తులకు దర్శనం కోసం కొలువు తీర్చి ప్రత్యేక అలంకరణ చేసినట్లు తెలిపారు. అలాగే భక్తులు తమ కోరికలు తిరినందుకు గ్రామ నలుదిక్కుల ఉన్న అమ్మవారికి రాత్రి అంతయు దివ్వెల ను మోసి మొక్కులు ను తీర్చుకొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారని తెలిపారు. బుధవారం అమ్మవారు కొలువై భక్తులు కు దర్శనమిస్తారు.సాయంత్రం అసాది వారి పాటల తో అమ్మవారిని సంతోష పరచి జల్దీ కి తీసుకొని వెళతారు. గ్రామంలో చిట్ట చివరి పండుగ కనుక జిల్లా లోని నలుమూలల భక్తులు, బంధువులు సోమల కు వచ్చి పండుగను సంతోషంగా జరుపుకొంటున్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి

తిరుపతి జిల్లా టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్రశేఖర్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్రశేఖర్ మంగళవారం పిలుపునిచ్చారు. అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి ప్రమాణస్వీకారం చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి మరియు నాయి బ్రాహ్మణుల కృతజ్ఞత సమావేశం రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం విజయవాడలోని ఎన్టీఆర్ భవన్ నందు జరుగుతున్నదని కృతజ్ఞత సమావేశానికి నాయి బ్రాహ్మణులు అందరూ వచ్చి జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఘనంగా రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – చౌడేపల్లి : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు స్థానిక బస్టాండ్ నందు ఆయన అభిమానుల సమక్షంలో వేడుకలు జరుపుకున్నారు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు అందరికీ పంచిపెట్టారు బస్టాండ్ తో పాటు గువ్వల రమేష్ రెడ్డి సొంత నివాసం తెల్ల నీళ్ల పల్లిలో అన్నదాన శిబిరాలను ఏర్పాటు చేశారు భారీగా బాణాసంచాలు పేర్చి అభిమానాన్ని చాటుకున్నారు గువ్వల రమేష్ రెడ్డి యువతకు ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడారు తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మాదిరాజు ప్రదీప్ రాజు శ్రీధర్ రాజు (గిరి) పూల చంద్రమౌళి జంపాల శ్రీనివాసులు బోయకొండ సుబ్బు నాగిరెడ్డిపల్లి కుమార్ రెడ్డి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా కార్మికులపై పని భారం తగ్గించాలి : సిఐటియు

విశాలాంధ్ర – చౌడేపల్లి : ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు మంగళవారం ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశా కార్మికులకు పని భారం తగ్గించాలని,కొత్త ఫోన్లు ఇవ్వాలన్నారు గత ప్రభుత్వం ఆశాలకు సమస్యలపై ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైన ఆశా కార్మికుల సమస్యలపై దృష్టి సారించి వారికి పనిపారం తగ్గించి, వేతనాలు పెంచి, కొత్త ఫోన్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఆశ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు .ఈ సమస్యలపై ఆశా కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక చౌడేపల్లి పిహెచ్ సి కమిటీ అధ్యక్షురాలు అనురాధ కార్యదర్శి రత్నమ్మ ఉపాధ్యక్షురాలు శాంతమ్మ సహాయ కార్యదర్శి నాగమ్మ కోశాధికారి లక్ష్మీదేవి లతోపాటు పదిమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. లద్దిగం పి ఎస్ సి కమిటీ అధ్యక్షురాలుగా లీలా కార్యదర్శిగా సావిత్రి, ఉపాధ్యక్షులు పి హేమలత, కోశాధికారి సుబ్బమ్మ లతో 7 మందిని ఎన్నుకోవడం జరిగింది.

మద్యం తాగి వాహనాలు నడిపిన 11 మందికి జరిమానా

విశాలాంధ్ర – చిత్తూరు : జిల్లా కేంద్రం నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 మందికి ఒక్కొక్కరికి 10000 చొప్పున ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జరీ మన విధించినట్లు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు తెలిపారు.జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆదేశాలతో చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు సోమవారం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడ్డారని పేర్కొన్నారు.వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈరోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 1 లక్ష పది వేల రూపాయల ఫైన్ వేసినట్టు తెలిపారు.

ఘనంగా తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి, కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తన స్వగ్రామమైన ఎంపేడులో ఘనంగా నిర్వహించారు. తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి తల్లిదండ్రులు యశోదమ్మ, ఈశ్వర్ రెడ్డి సమక్షంలో ఈ వేడుకలు జరిపారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవడంతో పాటు... మరన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో టీడీపీ నేతలు వెంకటాచలం, జయకృష్ణ యాదవ్, కన్నలి ప్రవీణ్, వాగవేడు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారానికి వెళ్లిన తెదేపా నేతలు

విశాలాంధ్ర పెళ్లకూరు:-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 సీట్లకు గాను 164 సీట్లు అఖండ మెజారిటీతో గెలిచి నేడు విజయవాడలో ఉదయం 11 గంటల 27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారానికి మంగళవారం బయలుదేరారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు ని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయనున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,రైతు విభాగ కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు, రైతు నిర్వాహక కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు, మోహన్ నాయుడు,ఉదయ్ నాయుడు,నరేంద్ర

డాక్టర్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు ఈఏపిసెట్‌లో సంచలనం

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఈఏపిసెట్ (ఇంజినీరింగ్) 2024 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీలో యంపిసి. విభాగం రాష్ట్ర స్థాయిలో షేక్ హషిఫా 528వ ర్యాంకు,జి. నిశ్చల్ 613 ర్యాంక్, కె. ప్రేమజా 819 ర్యాంక్, టి. మణిదీప్ రెడ్డి 886 ర్యాంక్లు సాధించారు. రాష్ట్రస్థాయిలో 1000 లోపు 4 ర్యాంకులు,2000 లోపు 20 ర్యాంకులు,3000 లోపు 45 ర్యాంకులు సాధించారని చైర్మెన్ తెలిపారు.ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని,ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ శ్రీపార్థీవ్ రెడ్డి విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేసారు.

స్కూటర్ ను ఢీకొన్న ట్రాక్టర్

- వ్యక్తికి గాయాలు



విశాలాంధ్ర – పాకాల : స్కూటర్ ను ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి గాయపడిన సంఘటన మంగళవారం పాకాల మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలంలోని ధామల చెరువు మ్యాంగో నగర్ వద్ద మంగళవారం సాయంత్రం పూతలపట్టు మండలం గాండ్లపెంట గ్రామానికి చెందిన జనార్దన్ నాయుడు స్కూటర్ పై వెళ్తుండగా మామిడికాయల నోటితో వస్తున్న ట్రాక్టర్ వేగంగా ఢీ కొట్టింది ఈ సంఘటనలో జనార్ధన్ నాయుడు కింద పడిపోగా అతని కాలు విరిగింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు ఈ సంఘటనపై పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'స్టూడెంట్స్ కిట్స్' పంపిణీకి సిద్ధం

-జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్

విశాలాంధ్ర-తిరుపతి: ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 13వ తేదీ నుంచి పునఃప్రారంభం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడానికి 'స్టూడెంట్స్ కిట్స్' సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక్కో విద్యార్థికి మూడు జతల యూనిఫాం, ఒక బ్యాగ్, ఒక బెల్ట్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్ లు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, డిక్షనరీ అందించనున్నట్లు ఆయన తెలిపారు. బుచ్చినాయుడుకండ్రిగకు 3,472, బాలయపాళెంకు 2,558, చంద్రగిరికి 4,133, చిల్లకూరుకు 5,107, చిన్నగొట్టిగల్లుకు 1,272, చిట్టమూరుకు 3,665, దక్కిలికి 3,259, దొరవారిసత్రంకు 3,261, గూడూరుకు 7,226,కేవీబీపురంకు 4,185, కోటకు 5,464, నాగలాపురంకు 2,922, నాయుడుపేటకు 6,006, నారాయణవనంకు 3,330, ఓజిలికి 3,067, పాకాలకు 3,112, పెళ్లకూరుకు 2,716, పిచ్చాటూరుకు 2,080, పుత్తూరుకు 5,785, రామచంద్రాపురంకు 1,983, రేణిగుంటకు 5,438, సత్యవేడుకు 4,339, శ్రీకాళహస్తికి 10,360, సూళ్లూరుపేటకు 5,435, తడకు 3,616, తొట్టంబేడుకు 3,397, తిరుపతి రూరల్ కు 5,149, తిరుపతి అర్బన్ కు 13,339, వడమాలపేటకు 2,173, వాకాడుకు 3,091, వరదయ్యపాళెంకు 4,085, వెంకటగిరికి 6,433, ఏర్పేడుకు 4,516, యర్రావారిపాళెంకు 2,100 వంతున స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ శేఖర్ తెలిపారు. మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు చేర్చడానికి ఒక్కో కిట్ కు రూ.11.18వంతున మొత్తం రూ.16,63,250లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇక మెటీరియల్ ప్యాకింగ్ కోసం తిరుపతి జిల్లాకు రూ.14,66,328లు ప్రభుత్వం విడుదల చేసినట్లు డాక్టర్ శేఖర్ తెలిపారు..

మండలంలో కొనసాగుతున్న శిలాఫలకాల ధ్వంసం

చర్యలు తీసుకోవాలని జెడ్పీ ఛైర్మెన్ పోలీసులకు ఫిర్యాదు - డిఎస్పీ హెచ్చరించినా... ఆగని దమన కాండ

విశాలాంధ్ర - వి.కోట : ప్రభుత్వాలు మారితే అభివృద్ధి లో పోటీ పడాలి కానీ.. పగలు ప్రతీకారాలు తీర్చుకోడానికే పోటీలు పడుతున్నట్లుంది ప్రస్తుత పరిస్థితి. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం దారణ ఫలితాలతో ఓడిపోవడమే తరువాయి అధికారం చేజిక్కించుకున్న తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దాడుల వరంపర దేనికి సంకేతమో...? తెలీదు కానీ దీని ద్వారా సభ్య సమాజానికి వారు ఏం సందేశమిద్దామనుకుంటున్నారో అర్థం కాని పరిస్థితిలా మారింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాలుగో తేదినే మండలంలోని జవునిపల్లి పంచాయతీ లో వైకాపా ప్రభుత్వం లో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన మూడు శిలాఫలకాలను అదే రోజున ధ్వంసం చేశారు. కాగా పలమనేరు కు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విష్ణు రఘువీర్ సోమవారం వి. కోట అర్బన్ పోలీసు స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఫలితాల తర్వాత రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కొందరిపై టార్గెట్ చేస్తూ వ్యక్తుల పై వారి నివాసాల పై దాడులకు పాల్పడటం మంచిది కాదన్నారు. అలాంటి దాడులను ఉపేక్షించే ప్రసక్తే లేదని దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పి వెళ్లిన రోజు రాత్రే వి. కోట మేజర్ పంచాయతీ లోని కే. కొత్తూరు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన వివరాలతో ఏర్పాటు చేసి ఉన్న శిలాఫలకాలను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం గమనార్హం . మరో పక్క వైకాపా నాయకులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారని. వైకాపా నాయకులు, కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ కి చెందిన వాళ్లు దాడులకు పాల్పడుతున్నారని వారినుండి కాపాడాలని అలాగే దాడులకు పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని మంగళవారం స్థానిక జెడ్పిటిసి సభ్యులు జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్ తదితరులు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలతో కలసి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తాను గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కుమార్....... వైయస్సార్ జిల్లా కడప లోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలమును నేడు గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్ గారు సందర్శించడం జరిగినది జాతీయ అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారి మంగళవారం ఉదయం 10 గంటలకు సుబ్బిరెడ్డి కాలేజ్ దగ్గర ఉన్న కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది ఆయనను బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఘనంగా స్వాగతాన్ని పలికి కేక్ కటింగ్ మరియు సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా ప్రవీణ్ గారు మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోవు .పాలకొల్లు. .కావలి. లో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మరియు ఈ సంవత్సరం ఒక క్రీడా పోటీల క్యాలెండర్ నీ కూడా త్వరలో తయారు చేయాలని రాష్ట్ర అసోసియేషన్ కి సూచించారు వచ్చే నెల నుండి ప్రతి జిల్లాలో సందర్శించి ఆ యొక్క జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేన్ ల అభివృద్ధి కీ కూడా తోడ్పడుతానని తెలియజేశారు ఇంకా ఏ జిల్లా వారైనా సరే బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించాలనుకున్న వారు తనకు సంప్రదిస్తే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఈ .వై కుమార్ ప్రధాన కార్యదర్శి ఎస్.యునుస్ భాష మరియు ఈ.సీ మెంబర్లు ఉదయ్. రమణ. రాజా పాండే మరియు సీనియర్ బాడీబిల్డర్లు పాల్గొనడం జరిగినది.